క్లుప్తంగా

ఘనంగా 'ఖత్మే ఖురాన్



ఖురాన్ పఠనం పూర్తిచేసిన విద్యార్థినులకు బురఖాలు అందజేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: స్థానిక కాలేజీ రోడ్డులోని జెండా మాను వీధిలో ఉన్న మదరసా ఏ రబ్బానియాలో ఆదివారం ఖత్మేఖురాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా జియావుల్‌హక్ హాజరై విద్యార్థుల ఖురాన్ పఠనం ఆలకించారు. . కార్యక్రమంలో హాజీ అత్తార్ మహబూబ్‌బాషా,జాఫర్‌సాదిక్, అజీం ఖాన్,నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

'నిందితులను అరెస్ట్ చేయాలి'

కదిరి టౌన్: సామూహిక అత్యాచారం చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని కదిరి పట్టణ సీఐ డి.వి.నారాయణరెడ్డికి సీపీఎం నాయకులు ఆది వారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జగన్మోహన్, ముస్తక్, రా మ్మోహన్, బాబ్జాన్, నారాయణ, అంజనేయులు, రఫీ, నాగరాజు, క్రిష్ణనాయక్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: చిలమత్తూరు మండలంలో జరిగిన అత్యాచార ఘటన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నాయకులు సీఐకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెద్దన్న, బండల వెంకటేష్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

చిన్నకుళ్లాయిస్వామి ఉరుసు

ఎన్‌పీకుంట: మండలంలోని వెలిచలమల గ్రామంలో చిన్న కుళ్లాయిస్వామి పీరు ఉరుసు ఘనంగా ప్రారంభించారు. శనివారం ఉదయం పేటబావి వద్ద నుంచి చిన్న కుళ్లాయిస్వామి ఉరుసు పీరును పీర్లచావిడిలో కొలువు దీర్చారు. ఆదివారం తెల్లవారు ఝామున స్వామితో అగ్నిగుండ ప్రవేశం చేసి, గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు బోరెడ్డి కుటుంబ సభ్యులు, రోటరీ గోపాల్ అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి రూ.10,000, నాయకుడు ఆవుల బాలక్రిష్ణ నాయుడు రూ.10,000 అందించారు.

పంటకోత వాయిదా వేసుకోండి



మృతి చెందిన ఆవులు

చెన్నేకొత్తపల్లి: రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు వేరుశనగ పంట కోతను వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉదయ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుంచి 16 వరకు అల్పపీడనం వల్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిందన్నారు.

లారీ బోల్తా...
నాలుగు పశువుల మృతి

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని శీతారాంపల్లి సమీపంలో ఆదివారం పశువులను తరలిస్తున్న లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రెండు ఆవులు, రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 8 పశువులు తీవ్రంగా గాయపడ్డాయి. వివరాలు.. అనంతపురం నుంచి బెంగళూరుకు అక్రమంగా లారీలో పశువులను తరలిస్తున్నారు. శీతారాంపల్లి వద్ద ఉన్న కేఎస్‌సీ వద్దకు రాగానే లారీ అదుపు తప్పి బోల్తా పడింది. పశువులను తరలిస్తున్న వారు, డ్రైవర్, క్లీనర్ అక్కడి నుంచి పారిపోయారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సకాలంలో అక్కడికి చేరుకొని స్థానికులు సాయంతో లారీ నుంచి పశువులను బయటకు తీయించారు. గాయపడిన వాటికి ధర్మవరం మండల పశువైద్యాధికారి శేఖర్ చికిత్సలు చేసి పోతులనాగేపల్లి వద్ద ఉన్న గోశాలకు తరలించారు. మృతి చెందిన పశువులకు పోస్టుమార్టం నిర్వహించి, వాటిని ఖననం చేయించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి



సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

ముదిగుబ్బ: కొడవండ్లపల్లి రైతులు, వినియోగదారులు విద్యుత్ కోతలపై సబ్ స్టేషన్‌ను శనివారం ముట్టడించారు. ఈ సందర్భంగా రైతులు, గృహ వినియోగదారులు సబ్ స్టేషన్‌కు తాళాలు వేసి నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొడవండ్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో 14 గ్రామాలు ఉన్నాయన్నారు. ఐదు రోజులుగా కరెంట్ కోతలు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఏడీ, ఏఈ దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించలేదని అన్నారు.

గ్యార్మేషరీఫ్ ఫాతేహా వాయిదా

కదిరి అర్బన్: పట్టణంలోని అడపాలవీధిలో ఈనెల 15న జరగాల్సిన గ్యార్మేషరీఫ్ ఫాతెహా కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు హాజరత్ ఖ్వాజా భంగేష్ మహ్మద్ అష్రఫ్ అలీ సాహెబ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఫాతేహా వాయిదా వేశామన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు



బత్తలపల్లిలో పూజలందుకుంటున్న కొల్లాపురమ్మ



పల్లకీపై వాసవీమాతను ఊరేగిస్తున్న ఆర్యవైశ్యులు



తనకల్లులో పూజలందుకుంటున్న చౌడేశ్వరీ దేవి



ఎన్‌పీకుంట మండలం పి. కొత్తపల్లిలో దుర్గమ్మ



చిగిచెర్లలో విశేష అలంకరణలో ముత్యాలమ్మతల్లి



యర్రంపల్లిలో దుర్గాదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం



ఏటి గంగమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో వాసవీమాత



అలంకరణలో శ్రీనివాస నగర్ వేంకటేశ్వరస్వామి



పుట్టపర్తి: రాజరాజేశ్వరి మాతగా సత్యమ్మ



ఓడీచెరువు: అలంకరణలో తిప్పేపల్లి చౌడేశ్వరి

బత్తలపల్లి: మండల వ్యాప్తంగా ప్రజలు విజయదశమి పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి, శ్రీలలిత త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుడి ఆలయంలో పూజలు చేశారు. పెద్దమ్మ, బళ్లారి దుర్గమ్మ, కొల్లాపురమ్మ ఆలయాల్లోనూ వేడుకలు నిర్వహించారు. పూజల్లో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మాజీ ఎంపీపీ గుర్రం వనజ, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, యోగానందచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడిమర్రి: మండల వ్యాప్తంగా దసరా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తాడిమర్రి, పెద్దకోట్ల, దాడితోట, చిల్లవారిపల్లి, చిల్లకొండయ్యపల్లి, కునుకుంట్ల, పిన్నదరి, నిడిగల్లు, నార్శింపల్లి, ఎం.అగ్రహారం, ఆత్మకూరు తదితర గ్రామాల్లో ప్రజలు పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. యువతీయువకులు జమ్మిచెట్టుకు పూజలు చేసి, జిమ్మి ఆకు పెద్దలకు అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. చెన్నకేశవస్వామి, ఓబులేసుని స్వామి ఆలయాల్లో పూజలు జరిగాయి. సాయంత్రం లక్ష్మీచెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఉత్సవ పల్లకీలో ఉంచి వీధుల్లో ఊరేగించారు.

పుట్టపర్తి టౌన్: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైనా పుట్టపర్తిలో శరన్నవరాత్రులు వైభవంగా ముగిశాయి. ఇందులో భాగంగానే అమ్మవార్లను ప్రత్యేక అలంకరించి పూజలు చేశారు. సత్యమ్మ ఆలయంలో ఉత్సవాల ముగింపు సందర్భంగా అన్నదానం చేపట్టారు. సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే రత్నాకర్ సత్యమ్మకు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.



మామిళ్లపల్లిలో పూజలందుకున్న పెద్దమ్మ స్వామి

మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి అపర్ణారెడ్డి పూజల్లో పాల్గొన్నారు.

తనకల్లు: మండల కేంద్రంలో చౌడేశ్వరీ దేవి ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి, దేశాయి కరుణాకర్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరెడ్డి, గణేష్‌రెడ్డి, శ్రీకంఠారెడ్డి, రామ్‌దేశాయి పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: మండలంలో విజయదశమి పండుగ ఘనంగా జరిపారు. పీ కొత్తపల్లిలోని చౌడేశ్వరీదేవి, జౌకల గ్రామంలోని దుర్గమ్మ అమ్మవారి ఆలయాల్లో పూజలు చేశారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.

ధర్మవరం రూరల్: మండలంలో దసరా వేడుకలను మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో దేవతా మూర్తులను వివిధ రకాల పుష్పాలు, వెండి ఆభరణాలతో అలంకరించారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వాసవీమాత వన విహారిణి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కన్యకాపరమేశ్వరిదేవిని రోజూ అలంకరణ చేశారు. దసరా ముగింపు సందర్భంగా వన విహారిణి కార్యక్రమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవీ మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాసనగర్ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలో దసరా పండుగను శనివారం జరుపుకున్నారు. న్యామద్దెలలో చౌడేశ్వరీదేవికి జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు.

పుట్టపర్తి అర్బన్: మండల పరిధిలోని మామిళ్లకుంట క్రాస్‌లో వెలసిన లలితాదేవీ ఆలయంలో ప్రముఖ యోగా గురువు వర్మాగురాజీ ఆధ్వర్యంలో పవిత్రమైన చండీ, రుద్ర హోమాలను నిర్వహించారు.

పుట్టపర్తి రూరల్: ఎనుములపల్లిలో సమీపంలోని రాయలవారిపల్లి వద్ద వెలసిన ఏటి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. అన్నదానం చేశారు.

కనగానపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు శనివారం విజయదశమి వేడుకలను నిర్వహించారు.

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి శిల్పారామంలో దసరా సంబరాలు వైభంగా జరిగాయి. శనివారం సాయంత్రం జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ నరేష్ బృందం ప్రదర్శించిన కామెడీ పంచులు అందరినీ అలరించాయి. ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, ఏఓ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



పుట్టపర్తి: అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే రత్నాకర్



తాడిమర్రి: లక్ష్మీ చెన్నకేశ్వస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం



చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం



కామెడీ షోలో బుల్లెట్ భాస్కర్, నరేష్ బృందం



పుట్టపర్తి: సత్యమ్మను దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి దంపతులు



ప్రేక్షకులతో నిండిపోయిన పుట్టపర్తి శిల్పారామం

భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహం నిమజ్జనం

బత్తలపల్లి: స్థానిక ధర్మవరం రోడ్డులో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఆదివారం నిమజ్జనం చే శారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పదిరోజుల పూజల అనంతరం దుర్గామాత విగ్రహాన్ని భారీ వాహనంపై ఉంచి, ప్రధాన రహదారుల గుండా ఊరేగించారు. అనంతరం చిత్రావతి నదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు, భక్తులు పాల్గొన్నారు.ఎస్‌ఐ శ్రీనివాసులు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.



నిమజ్జనానికి తరలివెళ్తున్న అమ్మవారి విగ్రహం



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

డీఎస్సీ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

కదిరి అర్బన్: ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సహాయ సాంఘిక సంక్షేమాధికారి రెడ్డి బాలాజీ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 21లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. టెట్, బీఈడీ విద్యార్హత కలిగి, రూ.2.50,000లోపు వార్షికాదాయం ఉన్న వారు శిక్షణకు అర్హులన్నారు. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరిగడువు ఈ నెల 21 అని, హాల్ టికెట్స్ డౌన్‌లోడింగ్ 22 నుంచి 25వ తేదీ వరకూ ఉంటుందన్నారు. , 27వ తేదీ పరీక్ష ఉంటుందన్నారు. మెరిట్ లిస్ట్ ప్రకటన 28వ తేదీ, జిల్లాలవారీగా ఎంపికైన వారి లిస్టు 30న, కోచింగ్ సెంటర్ వారీగా అభ్యర్థుల ఎంపిక తేదీ నవంబర్ 3న, కోచింగ్ ప్రారంభం నవంబర్ 6న ఉంటుందన్నారు. మూడు నెలల పాటు ఉచిత శిక్షణ, భోజన వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కదిరి అర్బన్: మండలంలోని చిప్పలమడుగు గ్రామ రహదారిపై ఆదివారం రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొనడంతో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఆంజనేయులు, రాజేష్ చిప్పలమడుగు నుంచి ద్విచక్రవాహనంలో కదిరికి వస్తున్నారు.అలాగే వీరనారాయణ, అనిల్ అనే ఇద్దరు కదిరి నుంచి చిప్పలమడుగుకు వెళ్తున్నారు. చిప్పలమడుగు రహదారిపై ప్రమాదవశాత్తు రెండు వాహనాలూ ఢీ కొన్నాయి. ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. వారిలో ఆంజనేయులు, రాజేశ్‌ల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

ధర్మవరం రూరల్: స్థానిక ఆర్డీటీ క్రీడా మైదానంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ లీగ్ హోరాహోరీగా జరిగాయి. ఆదివారం నార్పల అండర్-15 బాలుర జట్టు, ధర్మవరం అండర్-15 బాలుర జట్టు తలపడ్డాయి. టాస్ గెలిసి బ్యాటింగ్‌కు దిగిన ధర్మవరం జట్టు 40 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 211 పరుగులు చేసింది. ధర్మవరం జట్టులోని కార్తీక్ 67 పరుగులు, తేజ 53 పరుగులతో సత్తా చాటారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నార్పల జట్టు 32.4 ఓవర్లలో 170 పరుగులకు అలౌట్ అయ్యింది. నార్పల జట్టులోని చిరంజీవి 51 పరుగులు చేశాడు. నార్పల జట్టులోని బౌలర్ సాయి 4 వికెట్లు, ధర్మవరం జట్టులోని లోక్‌నాథ్ 4 వికెట్లు, సాంబ 3 వికెట్లు సాధించి తమ సత్తా చాటారని కోచ్ రాజశేఖర్ తెలిపారు.

వాసవీ మాత గ్రామోత్సవం

ముదిగుబ్బ: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వాసవీ మాత గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 9 రోజుల పాటు కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండి రథంపై వాసవీమాతను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

దాడులకు పాల్పడితే సహించేది లేదు

- మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



దాడిలో గాయపడిన సందీప్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: నియోజవర్గం వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై దాడులకు పాల్పడితే సహించేదిలేదని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. పుట్టపర్తి పట్టణంలో 8వ వార్డు చిత్రావతి రోడ్డులో టీడీపీ గూండాల దాడుల్లో గాయపడి శస్త్రచికిత్స పొందుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త సందీప్‌ను మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అధికారం చేతిలో ఉంది కదా అని ఏనాడు ఇలాంటి దాడులకు పాల్పడలేదన్నారు. ప్రజలకు ఎప్పుడూ మంచే చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజవర్గ వ్యాప్తంగా అధికారాన్ని అడ్డు పెట్టుకొని దాడులకు పాల్పడుతున్నారని, ఇలాంటి దాడులను సహించేదిలేదన్నారు. ఆ తరువాత పరిణామాలు వేరుగా ఉంటాయని హెచ్చరించారు. అధికారంలో ఉన్న వారు ప్రజలకు సుపరిపాలన అందించి వారి మన్ననలు పొందాలని, ఇలాంటి దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం హేయమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దారుడులు ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, ఎంపీపీ రమణారెడ్డి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సూర్యాగౌడ్ సాయిగీత తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

పుట్టపర్తి అర్బన్: మండలంలోని చెర్లోపల్లిలో ఇటీవల పలు ప్రమాదాలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న చంద్రాయుడు కుమారుడు నారాయణస్వామి, శివారెడ్డి, భార్య నారాయణమ్మ, తిప్పారెడ్డి కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయం అందించి ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి సమస్యలు ఉన్నా తమను సంప్రదించాలన్నారు.

శుభకార్యం

చెర్లోపల్లి గ్రామంలో జగదీష్ యాదవ్ దంపతులు నూతనంగా నిర్మించిన ఇంటిని దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ నరసారెడ్డి, తిప్పారెడ్డి, నాగరాజు, ధారా శంకర్, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

నల్లమాడ: మండలంలోని చౌటకుంటపల్లికి చెందిన భాస్కర్‌రెడ్డి కుమారుడు తరుణ్‌కుమార్‌రెడ్డి వివాహం చందన ప్రియాంకతో ఆదివారం జరిగింది. పాతబత్తలపల్లికి చెందిన రవీంద్రారెడ్డి కుమారుడు కేశవరెడ్డి వివాహం ముదిగుబ్బ మండలం ఎనుములవారిపల్లికి చెందిన లక్ష్మీనరసారెడ్డి కుమార్తె జీవితారెడ్డితో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు ఎండీ జయరామిరెడ్డి, రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగరాజునాయుడు, మోహన్ రెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులున్నారు.

నేటి నుంచి 'పల్లె పండుగ వారోత్సవాలు'

కదిరి అర్బన్: మండలంలోని పట్నం గ్రామ పంచాయితీలో సోమవారం నుంచి పల్లె పండుగ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ అంజనప్ప ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

తలుపుల : మండలంలో సోమవారం నుంచి 18 వ తేదీ వరకూ పల్లె పండుగ-పంచాయితీ వారోత్సవాలకార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామానాయక్ ఆదివారం తెలిపారు.

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా 14 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలపై సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి ఆదివారం తెలిపారు.

బత్తలపల్లి: నేటి నుంచి పల్లె పండుగను నిర్వహిస్తున్నట్లు బత్తలపల్లి ఎంపీడీఓ నరసింహనాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధిహామీ పథకం , 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు కింద గ్రామసభలలో ఆమోదం పొందిన పనులను పల్లె పండుగ సందర్భంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

70 గ్రాముల బంగారు చోరీ

కదిరి టౌన్: వైఎస్సాస్సార్ జిల్లా వేంపల్లి మండలం పిరమిడ్ నగర్ ప్రభుత్వ బాలికల హైస్కూల్ సమీపంలో ఉన్న ఆనందం స్వాతికి చెందిన 70 గ్రాముల బంగారం చోరీ జరిగినట్లు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారని సీఐ వి.నారాయణరెడ్డి తెలిపారు. స్వాతి, ప్రభుత్వ టీచర్ వీరు భార్య భర్తలు. దశరా సెలవుల నిమిత్తం బంధువుల ఇంటికి గౌరీబిదనూర్ వెళ్లారు. సెలవులు పూర్తయ్యాక స్వగ్రామానికి వెళ్లేందుకు కదిరి ఆర్టీసీ బస్టాండుకు చేరుకుని వేంపల్లి బస్సు ఎక్కుతుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న 70 గ్రాముల బంగారం దొంగలించాడు. వారి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

కట్నం వేధింపులపై ఫిర్యాదు

కదిరి టౌన్: పట్టణంలోని కస్తూరి బాయి వీధిలో కాపురం ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హరిప్రసాద్‌పై ఆయన భార్య సాయిశ్రీ అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడంటూ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఆమె మాట్లాడుతూ పెళ్లి సమయంలో భర్తకు కట్నంగా 20 తులాలు బంగారం, రూ.15 లక్షల నగదు ఇచ్చామన్నారు. భర్త, అత్త, మామ అదనపు కట్నం కోసం శారీరంగా, మానసికంగా వేధిస్తున్నారని ఫిర్యాదు చేయడంతో .. వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న అధికారులు

పుట్టపర్తి/పుట్టపర్తి రూరల్: వచ్చే మూడురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, తహసీల్దార్ అనుపమ తెలిపారు. వాతావరణశాఖ తెలిపిని వివరాల మేరకు ఈ నెల 14,15,16వ తేదీల్లో జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారన్నారు. ప్రజలు ఇళ్ల ఉంచి బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

ధర్మవరం అర్బన్: జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ మహేష్ తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. ఈనెల 14 నుంచి 17 వరకు జిల్లాలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు ఉండటంతో ధర్మవరం డివిజన్‌లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ధర్మవరం డివిజన్‌లోని అన్ని తహసీల్దార్ల కార్యాలయాలు, ఆర్డీఓ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ నంబర్ 9866057959కు సమాచారం అందించాలన్నారు.

కదిరి అర్బన్: భారీ వర్షాలు రావచ్చన్న వాతావరణ శాఖ సూచనల మేరకు స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ వెంకట సన్యాసి శర్మ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తనకల్లు మండలంలో పాపాగ్ని నది ఉన్నందున్న లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అవసరమైతే కదిరి ఆర్డీఓ కార్యాలయ కంట్రోల్ రూమ్‌లోని వీఆర్‌ఓలు సాయివర్ధన్ (7097091070), ఉదయ్ (7013382048)కు ఫోన్ చేయాలన్నారు.

ఎన్‌పీకుంట: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో 14,15,16 తేదీల్లో మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నరేంద్ర కుమార్, ఈఓపీఆర్డీ మాధవరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏఓ లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: మండలంలో 14, 15, 16 తేదీల్లో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి అధికారులకు తెలియజేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన మండలస్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ 9440985339 నంబరులో సంప్రదించాలని తెలియజేశారు. ఎస్‌ఐ నాగస్వామి, ఏఓ రమాదేవి పాల్గొన్నారు.

చర్చలకు రాకపోతే ఉద్యమాలు ఉధృతం

ధర్మవరం అర్బన్: ఉద్యోగుల సమస్యలపై చర్చలకు రాకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఏపీ పీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ధర్మవరం ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల పనిభారానికి నిరసనగా ఎనిమిదో రోజు ఆదివారం రాత్రి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కేబీ నాగార్జునరెడ్డి, డిపో కార్యదర్శి ముస్తఫా మాట్లాడుతూ ఆర్టీసీ డీఎం చర్చల పేరుతో పిలిచి కాలయాపన చేస్తున్నారని తెలిపారు. నిరసనలో ఎంప్లాయీస్ యూనియన్ ఏడీసీలు మల్లికార్జున, టీఎస్ మూర్తి , యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంప్‌హౌస్‌లో కేబుల్ చోరీ

కదిరి అర్బన్: మండలంలోని వరిగిరెడ్డిపల్లి హంద్రీనీవా పంప్ హౌస్‌లో శనివారం విద్యుత్ వైర్లు చోరీ అయ్యాయని హంద్రీ నీవా ఎలక్ట్రికల్ ఇంజనీర్ నరేష్‌కుమార్ ఆదివారం రూరల్ అప్‌గ్రేడ్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించి ఐరన్ వైర్ 900 కిలోలు, కాపర్‌వైర్ 1,320 కేజీలు చోరీ అయినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వీటి విలువ రూ.2 లక్షలుంటుందన్నారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

ఘనంగా కేతిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



ధర్మవరంలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ధర్మవరం: ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైఎస్సార్‌సీపీ నాయకులు బడన్నపల్లి నరసింహులు ఆధ్వర్యంలో రోగులు, సహాయకులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బాలిరెడ్డి, జేసీబీ రమణ, సుభహాన్, వడ్డె బాలాజి, చౌడప్ప, దేవరకొండ రమేష్, రాఘవ, అంజి, రామంజనేయులు, హరి, మల్లికార్జున, ఎం.రమేష్, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.

బత్తలపల్లి: ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆర్డీటీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వెంకటగారిపల్లి, ఈదుల ముష్టూరు గ్రామాల్లో కార్యకర్తలు ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌లను నాయకులు కట్ చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్, ఉపాధ్యక్షుడు కోటి సురేష్ మాట్లాడారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, మాజీ సర్పంచు చెడిపోతుల గోపాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాంభూపాల్‌రెడ్డి, యోగానంద ఆచారి, బిల్లే శివ, లోకేష్, ముష్టూరు చెడిపోతుల సోముశేఖర్, చర్మాల సురేష్, గవ్వల రమేష్, వెంకటగారిపల్లి గ్రామంలో మాజీ డీలర్ ఆదెప్ప, బోయపాటి సూరీ, గోగుల రామాంజనేయులు, దేరంగుల వెంకటరమణ, సాయి, కుంచపు అంజి, మహేష్, వన్నూరయ్య, ఈదుల ముష్టూరు గ్రామంలో కోట్లో దేవా, ప్రేమ్‌కుమార్, బాల ఓబిరెడ్డి, సాయి, గుజ్జల నవీన్, మక్కీ ఈశ్వరయ్య, ఈడిగ మంజునాథ, భాస్కర్, భద్ర, దాసరి నాగేంద్ర, సాకే శివ పాల్గొన్నారు.